LIONS INTERNATIONAL
DISTRICT 316 D 2026-2027

Ln. N.V.V.S.V. Prasad
DISTRICT GOVERNOR

Ln. Chennareddy Srinivasa Reddy
1st Vice Dist Governor

Ln. Dr. Yerramareddy Gandhi
2nd Vice Dist Governor

Ln. M. Ravindra
District Cabinet Secretary
Mobile: 98485 43002
E-mail: ravindra.tiens@gmail.com

Ln.Er. P. Prabhakara Rao
District Cabinet Treasurer
Mobile: 98855 15999
E-mail: rao.p1956@gmail.com

1st DISTRICT CABINET MEETING

19-07-2026, Sunday at Jyothi Convention, Near Benz Circle, Vijayawada

Report submitted by District Cabinet Secretary Ln. M. Ravindra

జిల్లా కేబినెట్ సహచరులకు నమస్కారం!

2026-2027 లయనిస్టిస్ సంవత్సరానికి మన లయన్స్ జిల్లాను ముందుకు నడిపించడానికి సమాయత్తమైన కేబినెట్ సహచరులకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు. జిల్లా కేబినెట్‌లో వివిధ హోదాలలో మనల్ని ఎంపిక చేసిన మన ప్రియతమ గవర్నర్ **లయన్ ఎన్.వి.వి.ఎస్.వి. ప్రసాద్** గారికి ధన్యవాదాలు.

జిల్లా గవర్నర్‌గా ఎన్నికైన మన గవర్నర్ లయన్ **ఎన్.వి.వి.ఎస్.వి. ప్రసాద్** గారు 19-4-2026న Cabinet Herald పేరిట ఒక చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసి, మనల్ని తన కేబినెట్ సభ్యులుగా ప్రకటించిన సంగతి మీకు తెలిసిందే. అప్పటి నుంచి 2026-2027 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఏప్రిల్ 26,27 తేదీలలో బాపట్లలోని Bye the Bay రిసార్ట్స్ నందు మైక్రో క్యాబినెట్, గ్లోబల్ యాక్షన్ టీం. జోన్ చైర్పర్సన్, రిక్గ్నైజ్డ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్స్ స్కూలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో 66 మంది లయన్స్ సభ్యులు పాల్గొని రాబోయే సంవత్సరంలో వారు చేయబోయే కార్యక్రమాలు యెడల శిక్షణ తీసుకోవడం జరిగింది. రెండు రోజులు జరిగిన ఈ కార్యక్రమానికి మొదటిరోజు శిక్షణ అనంతరము బీచ్‌లో నిర్వహించిన ఆటల పోటీలలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇంటర్నేషనల్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్సి లయన్ వి. విజయ్‌కుమార్ రాజు గారు పాల్గొని కార్యక్రమానికి మరింత వన్నె తీసుకువచ్చారు.

మే 3,4 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన మన మల్టిపుల్ 316 10వ కన్వెన్షన్ నందు 3 తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు నూతనంగా ఎన్నికైన క్యాబినెట్ సభ్యులకు క్లబ్బు ఆఫీసర్లకు స్కూలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ స్కూలింగ్ కార్యక్రమంలో మన జిల్లా నుండి అత్యధికంగా సభ్యులు హాజరు కావడం అభినందనీయం.

నూతనంగా ఎన్నికైన క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులకు మే 24వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తాడేపల్లిలోని హోటల్ శ్రీఫార్చ్యూన్ గ్రాండ్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

2026 జూన్ 7వ తేదీన మన జిల్లాలో మొట్టమొదటి సారిగా క్యాబినెట్ సభ్యులకు స్కూలింగ్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సభ్యులకు వారి బాధ్యతలను ఏవిధంగా నిర్వహించాలని విషయంపై చక్కటి శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హైదరాబాదు నుండి లయన్ నాగరాజు గారు ఫ్యాకల్టీగా విచ్చేసి ఎన్నో కొత్త విషయాలు తెలియచేశారు.

ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కి హాజరు కావడానికి హాంకాంగ్ వెళ్తున్న లయన్ **ఎన్.వి.వి.ఎస్.వి. ప్రసాద్** గారికి వీడ్కోలు చెప్పడానికి జూన్ 25వ తేది సాయంత్రం యంజి రోడ్డులోగల లెమన్ ట్రీ హోటల్‌నందు కేబినెట్ సభ్యుల ఆధ్వర్యంలో Bonvoyage కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ గారిని అభినందించడానికి బొకేలు దండలకు బదులుగా విద్యార్థులకు పంపిణీ చేసే నిమిత్తం నోట్ బుక్స్ తీసుకురమ్మని కోరగా పలు క్లబ్బుల వారు నోట్ బుక్స్ తీసుకువచ్చి గవర్నర్ గారికి చక్కటి వీడ్కోలను అందించడం జరిగింది. పలువురు పాస్ట్ గవర్నర్స్, కేబినెట్ సభ్యులే కాకుండా పలువురు క్లబ్ నాయకులు,

ఇతర సభ్యులు, బంధుమిత్రులు కూడా ఈ సమావేశానికి హాజరై లయన్ **ఎన్.వి.వి.ఎన్.వి. ప్రసాద్** గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కి హాజరై జిల్లా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన లయన్ **ఎన్.వి.వి.ఎన్.వి. ప్రసాద్** గారికి ది. 09-7-2026న జగ్గయ్యపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలతో స్వాగతం పలికారు. తదుపరి నందిగామ, మహానగర్ క్లబ్బుల వారు ఏర్పాటు చేసిన సేవా కార్య క్రమాలలో పాల్గొన్నారు. పలువురు జిల్లా నాయకులు నూతన గవర్నర్ లయన్ **ఎన్.వి.వి.ఎన్.వి. ప్రసాద్** గారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.

జులై ఆరవ తేదీన హాంకాంగ్‌లో జిల్లా గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసిన మన ప్రియతమ జిల్లా గవర్నర్ లయన్ **ఎన్ వి వి ఎన్ వి ప్రసాద్** గారు జూలై 9 వ తేదీన విజయవాడలోని బకింగ్‌హామ్‌పేట పోస్ట్ ఆఫీస్ దగ్గర గల సత్నం టవర్స్‌లోని రెండవ అంతస్తు నందు జిల్లా ఆఫీసులో గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. పలువురు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్లు జిల్లా నాయకులు క్లబ్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల పండ్లతో గవర్నర్ గారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

జిల్లాలోని సభ్యులందరికీ సమాచారం తెలియజేయడం కోసం వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయబడ్డాయి. వాటి ద్వారా సభ్యులందరికీ సమాచారం చక్కగా చేరుతోంది. ఎవరైనా సంబంధిత గ్రూప్‌లో లేకపోతే తెలియజేయవలసిందిగా కోరు చున్నాను. దయచేసి సంబంధంలేని విషయాలతోను, ఒకేరకమైన అధిక పోస్ట్‌లతోనూ ఈ వేదికలను దుర్వినియోగం చేయవద్దని సభ్యులను కోరుతున్నాను.

జిల్లా సమాచారం

ది. 1-7-2026 నాటికి జిల్లాలో 100 క్లబ్‌లలో 3261 మంది సభ్యులు ఉన్నారు.

జూన్ నెలలోనే చాలా క్లబ్బులు వారి వారి ఇంటర్నేషనల్ డ్యూస్‌ను చెల్లించడం జరిగింది. వారికి అభినందనలు తెలియ జేస్తున్నాను. ఇప్పటికీ 22 క్లబ్బులు వారి ఇనస్టలేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

అలాగే 30 క్లబ్బులు డిస్ట్రిక్ డ్యూస్‌ను చెల్లించడం జరిగినది. వారికి నా తరఫున మన క్యాబినెట్ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. మిగిలిన వారు కూడా త్వరగా చెల్లించి జిల్లాకు సహకరించాలని మనవి.

ది. 18-7-2026 నాటికి 3288మంది సభ్యులు ఉన్నారు. నూతనముగా 33 మంది సబ్యులను ఇంటర్నేషనల్‌కు రిపోర్టు చేయగా 6 గురు సభ్యులను డ్రాప్ చేయడం జరిగింది. నూతనంగా 33 మంది కొత్త సభ్యులను ఇంటర్నేషనల్‌కి రిపోర్ట్ చేసిన ఆయా క్లబ్‌ల నాయకులకు, స్పాన్సర్ చేసిన లయన్ మిత్రులకూ అభినందనలు. 5 నూతన క్లబ్బులను ఇంటర్నేషనల్‌కు సబ్మిట్ చేయగా ఒక క్లబ్‌కు అప్రూవల్ రావటం జరిగింది.

మన జిల్లా గవర్నర్ గారి పిలుపు మేరకు ఈ లయనిస్టిక్ సంవత్సరంలో ఇప్పటికే 33 మంది MJF/PJMF గా నమోదు కావడం నిజంగా అభినందించదగిన విషయం. LCIF కి ఈ విధంగా కంట్రి బ్యూషన్ చెల్లించిన సభ్యులకు, వారిని ప్రోత్సహిస్తున్న గవర్నర్ లయన్ **ఎన్.వి.వి.ఎన్.వి. ప్రసాద్** గారికి, LCIF జిల్లా కోఆర్డినేటర్స్‌కీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం మన గవర్నర్ గారి 55000 డాలర్లు లక్ష్యంగా ఇవ్వగా అందులో 33000 డాలర్లు ఇప్పటికే పూర్తయింది.

గవర్నర్ గారి గ్లోబల్ కాజెస్ టార్గెట్‌లను పూర్తి చేయడంలో కేబినెట్ సభ్యులందరూ తమ తమ క్లబ్‌లకు తగిన విధంగా దిశా నిర్దేశం చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

లయన్ **యం. రవీంద్ర**
డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ

Small Acts - Big Impact